




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 19-05-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 206 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## సీఎం జగన్ కు అరుదైన గౌరవం

- వరుసగా రెండో ఏడాది స్కోచ్ సీఎం అవార్డు
- తప్పుడు నివేదికలతో విషం చిమ్ముతున్న ఎల్లో మీడియా
- నేటి నుంచి అందుబాటులోకి వైఎస్సార్ పశు సంచార వైద్యశాలలు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగిస్తోన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వరుసగా రెండో సంవత్సరం స్కోచ్ చీఫ్ మినిస్టర్ అవార్డు దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని వరుస అవార్డులు ముఖ్యమంత్రి పనితీరుకు అద్దం పడుతున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ఊరు పేరు లేని నకిలీ సంస్థల నివేదిక పేరుతో రాష్ట్రంలో 2112 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎల్లో మీడియా విషం చిమ్ముతోందని మండి పడ్డారు. ఎన్ సి ఆర్ బి రిపోర్టు ప్రకారం 2020లో దేశవ్యాప్తంగా 5500 రైతులు బలవన్మరణానికి పాల్పడగా 1072 కేసులతో మహారాష్ట్ర, కర్ణాటకలు ముందు న్నాయి. రాష్ట్రంలో 564 మాత్రమే జరిగాయని నివేదిక పేర్కొందని గుర్తుచేశారు. మూగజీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం అత్యాధునిక సౌకర్యాలతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొస్తున్న డాక్టర్ వైఎస్సార్ సంచార పశు వైద్యశాలలు నేటి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని, ప్రస్తుతం మొదటి దశలో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 వాహనాలను సీఎం జగన్ గారు నేడు ప్రారంభించనున్నారని అన్నారు.

మొదటి దశలో రూ.142.90 కోట్లతో 175 వాహనాలు, రెండో దశలో రూ.134.74 కోట్లతో 165 వాహనాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు.

## దావోస్ 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' లో పాల్గొంటాం

- రాష్ట్రంలో పోర్ట్ లు అభివృద్ధి జరుగుతుంది
- కాకినాడ పోర్ట్ కు మారిటైం బోర్డ్ నుంచి 50 కోట్లు తెచ్చి అభివృద్ధి చేసాం
- రాష్ట్రం లో 6 ఎయిర్ పోర్ట్ లు ఉన్నాయి
- తీర ప్రాంతాన్ని వినియోగించుకుని అభివృద్ధి దిశలో ప్రయాణం చేస్తాం
- వ్యవసాయ , అధునాతన సాంకేతిక అంశాల్లో పాల్గొంటున్నాం
- విశాఖలో ఐటి ని అభివృద్ధి చేసే దిశగా బీచ్ ఐటి ని ప్రమోట్ చేసే దిశగా ఈ సద్ధసు లో ప్రస్తావిస్తాం.
- రాష్ట్రంలో విశాఖ ను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నాం
- విశాఖ ను ఈ రాష్ట్రానికి ఒక ఐటి హబ్ గా తీర్చిదిద్దుదాం
- గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం లో అపూర్వ స్పందన కనిపిస్తోంది
- చంద్రబాబు తన వద్ద ఉన్న నల్ల ధనాన్ని ,తెల్లధనం గా మార్చుకోవడానికి దావోస్ పర్యటనలు వాడుకున్నారు.
- వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు వివరాలు తెలియజేసిన మంత్రి అమర్ నాథ్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో పాల్గొంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్ నాథ్ తెలిపారు. నగరంలోని సర్క్యూట్ హౌస్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24,25,26,మూడు రోజులపాటు జరగునున్న ఈ సదస్సు 18 అంశాల్లో జరుగుతుంది అన్నారు. వాటిలో 10 అంశాల్లో ఆంధ్ర ప్రదేశ్ పాల్గొంటోంది అని చెప్పారు. వ్యవసాయ , అధునాతన సాంకేతిక అంశాల్లో పాల్గొంటామని, 2800 మంది కి పైగా ప్రముఖులు ఈ దావోస్ సదస్సు లో పాల్గొంటున్నారని మంత్రి వివరించారు. రాష్ట్ర వనరులకు సంబంధించి ఒక పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత సదస్సు లు జరిగిన పరిస్థితి కి కోవిడ్ తరవాత జరిగే ఈ సద్దస్సు లో చాలా మార్పు ఉందన్నారు. గత ప్రభుత్వాలు ఈ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో చేసిన దుష్ప్రచారాన్ని నమ్మవద్దు అని ఆయన పిలుపు నిచ్చారు. దావోస్ లో మన వనరులు, చూపించే ఒక అవకాశం మాత్రమే అన్నారు. మంత్రిగా తన మొట్ట మొదటి విదేశీ పర్యటన ఇది అని గుడివాడ చెప్పారు. విశాఖ లో ఐటి ని అభివృద్ధి చేసే దిశగా బీచ్ ఐటి ని ప్రమోట్ చేసే దిశగా ఈ సద్దసు లో ప్రస్తాం అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి వెనుక అందరి కష్టం ఉందన్నారు. మన రాష్ట్రంలో విశాఖ ను

తరువాయి 2లో..

### ప్రజల ప్రశ్నలకు వైకాపా నేతల వద్ద
## సమాధానాల్లేవు

### రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



ఒంగోలు: ఏపీలో పూర్వస్థితి రావాలంటే తెదేపా అధికారంలోకి రావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. గ్రామాల్లో వైకాపా నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన చెప్పారు. ఒంగోలులో అచ్చెన్న మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఏం చేసింది? అని ప్రజలు వైకాపా నేతలను నిలదీస్తున్నారని ఆక్షేపించారు. వారికి నాయకులు సరైన సమాధానం చెప్పలేకపోతున్నారని విమర్శించారు. మహానాడు వేదిక ఏర్పాటు చేసుకుంటే తిరస్కరిస్తారా అని నిలదీశారు. మినీ స్టేడియం ఇవ్వకపోతే మండువవారి పాలెంలో స్థలం ఎంపిక చేసినట్లు చెప్పారు. మహానాడులో 17 తీర్మానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు అచ్చెన్న తెలిపారు.

సమాజహితం కోసం పని చేస్తున్న పార్టీ తెలుగుదేశమని వివరించారు. మహానాడును ఒంగోలు సమీపంలోని మండువ వారిపాలెంలో మొదట అనుకున్న చోటే నిర్వహించాలని తెదేపా అధిష్ఠానం ఇటీవల నిర్ణయించింది. ఒంగోలులోని మినీ స్టేడియం ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించడంతో మండువ వారిపాలెం రెవెన్యూ గ్రామ పరిధిలోని త్రోవగుంట వద్ద ఈ నెల 27, 28 తేదీల్లో మహానాడు నిర్వహించనున్న విషయం తెలిసిందే.

## ఈ నెల 26 నుంచి వైఎస్సార్సీపీ బస్సుయాత్ర

అమరావతి (విజయభాను న్యూస్): బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు అధిక ప్రాధాన్యత నేపథ్యంలో ఈ నెల 26 నుంచి వైఎస్సార్ సీపీ బస్సు యాత్ర చేపట్టనుంది. సామాజిక న్యాయం పేరిట ఈ యాత్ర చేపట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వ ఏవిధమైన ప్రాధాన్యత ఇస్తోందనేది ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. ఈ మేరకు మొత్తం శ్రీకాకుళం, అనంతపురం, రాజమండ్రి, నరసరావుపేట నాలుగు నియోజకవర్గాల్లో బస్సు యాత్ర నిర్వహించి బహిరంగ సభలు నిర్వహించనున్నారు. బీసీ, ఎస్టీ, ఎస్టీ మైనారిటీలకు చెందిన మొత్తం 17 మంత్రులు ఈ బస్సు యాత్రలో పాల్గొంటారు.

**ఈ నెల 26న శ్రీకాకుళం లేదంటే విజయనగరంలో బహిరంగ సభ**
**27న రాజమండ్రిలో సభ**
**28న నరసరావుపేటలో బహిరంగ సభ.. ఆ రాత్రికి నంద్యాలలో బస,**
**29న అనంతపురంలో బహిరంగ సభ**



**వై.యస్.ఆర్ కాంగ్రేస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి రెండవసారి రాజ్యసభ సభ్యునిగా నియమితులైన శుభ సందర్భంగా తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు.**

## ఐపీఎస్‌లు బదిలీ.. హెూంశాఖ ముఖ్య కార్యదర్శిగా హరీష్ కుమార్

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో పలువురు సీనియర్ ఐపీఎస్‌లు బుధవారం బదిలీ అయ్యారు. హెూంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో హరీష్ కుమార్ గుప్తాను ప్రభుత్వం నియమించింది. ఇక, రైల్వే అదనపు డీజీగా కుమార్ విశ్వజిత్ నియామకమయ్యారు.

## కోనసీమ జిల్లా పేరు మార్పు..

అమరావతి (విజయభాను న్యూస్): ఆంధ్రపద్రేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కోనసీమ జిల్లా పేరును మార్చింది. జిల్లాను పేరును డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా పేరు మార్చుతున్నట్టు నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ప్రిలిమినరీ నోటిఫికేషన్ను జారీ చేయనుంది.



# విద్యార్థులు అందరూ విత్తనాలు సేకరించండి

**- జె వి రత్నం, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపకులు**



విశాఖపట్నం(విజయభాను న్యూస్): విద్యార్థులు అందరూ పక్షులకు ఆహారాన్ని ఇచ్చే, పక్షులు గూళ్ళు పెట్టుకునే, మనకందరికీ అవసరమైన ఫలాలను ఇచ్చే చెట్ల విత్తనాలు సేకరించండి, మీరు ఆరగించిన ఫలాల విత్తనాలు సైతం ఆరబెట్టండి అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె వి రత్నం కోరారు. మిదిలాపురి రెవెన్యూ కాలనీ లో బుధవారం ఉదయం విత్తనాల సేకరణ కార్యక్రమాన్ని టీం చేపట్టింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విత్తనం కూడా రాలి వృధాగా పోకూడదు అన్నారు. అలాగే మనం ఆరగించిన ఫలాల విత్తనాలను ఆరబెట్టి వచ్చే వర్షాకాలంలో కొండల పై ప్రాంతంలోనూ, చెరువు గట్టు పైన, నదులు సముద్ర తీర ప్రాంతాలలో చల్లాలి అన్నారు. అలాగే పేడ, మట్టి కలిపి విత్తన బంతులు తయారుచేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ సాయి ప్రకాష్ మాట్లాడుతూ విత్తనాలు సేకరించడం ఒక అలవాటుగా విద్యార్థులు చేపట్టాలన్నారు. తాము ఎక్కడికెళ్లినా ఆ ప్రాంతంలో లభించే విత్తనాలను సేకరించడం ఒక అలవాటుగా నేర్చుకోవాలి అన్నారు. అలా సేకరించిన విత్తనాలను వర్షాకాలంలో విభిన్న ప్రాంతాల్లో చల్లడం కూడా ఒక అలవాటుగా ఉండాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పిరామిల్ ఫౌండేషన్ ప్రతినిధులు నేహా, పద్మజ, రెవెన్యూ లేఅవుట్ లోని విద్యార్థులు అధిక సంఖ్యలో విత్తనాలు సేకరించారు.

# రూ. 39.95 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్

*- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి*




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగరాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జోన్-3, వార్డులు 15, 20లలో జె.ఆర్ నగర్, ఎంఎంటిసి కాలనీ, చిన్న పోలమాంబ గుడి, శివాజీ పాలెం పరిధిలో సుమారు రూ.39.95 లక్షల అంచనా వ్యయంతో బిటి రోడ్లు, సిసి రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి వి.యం.ఆర్.డి.ఎ. చైర్పర్సన్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల, ఆయా వార్డుల కార్పొరేటర్లు అప్పారి శ్రీవిద్య, నక్కెల్ల లక్ష్మి కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో భాగంగా 15, 20వ వార్డులలో ఆయా కార్పొరేటర్ల విన్నపం మేరకు పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా పదిహేనవ వార్డు పరిధిలో రూ.11 లక్షల అంచనా వ్యయంతో జెఆర్ నగర్ లో బిటి రోడ్డు నిర్మాణానికి, రూ.11.95 లక్షల అంచనా వ్యయంతో ఎంఎంటిసి కాలనీలో బిటి రోడ్డు నిర్మాణానికి, అలాగే 20వ వార్డు పరిధి చిన్న పోలామాంబ గుడి శివాజీ పాలెంలో రూ.17 లక్షల అంచనా వ్యయంతో కల్వర్టుల ఆధునీకరణ, సిసి రోడ్ల నిర్మాణం కొరకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. వార్డులో మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామని, 3వ జోన్ పరిధిలో త్రాగునీరు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి సారించి వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందని, ప్రతి సంక్షేమ పథకాలు, అభివృద్ధి 95 శాతం పూర్తి చేసి శాసనసభ్యులతో గడపగడపకు వెళ్లడం జరుగుతుందని, వెళ్లిన ప్రతి చోట మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని, ఇదే జగనన్న మంచి పాలనకు నిదర్శనమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఇంకా మంచి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఈ పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, కార్యనిర్వాహకల ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజినీర్లు, పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సిపి నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాఫ్సా సమావేశాలకు గీతం ప్రొఫెసర్ ఎంపిక



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : భారత్- అమెరికా దేశాల మధ్య ఉన్నత విద్య సంస్థల మధ్య మెరుగైన సంబంధాల కోసం అమెరికాలోని మియామి విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది నిర్వహించ నున్న నాఫ్సా-2022 (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫారెన్ స్టూడెంట్ అడ్వైజర్స్) అంతర్జాతీయ సమావేశాలకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ పి.సి.కిషన్ ఖాజా ఎంపికయ్యారు. భారత దేశం తరుపున మొత్తం 10 మంది ఈ సమావేశాలకు హజరవుతుండగా ఆంధ్రప్రదేశ్ నుంచి గీతం ప్రొఫెసర్ కిషన్ ఖాజాకు అమెరికన్ ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందింది. అమెరికాలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య రంగంలో వస్తున్న మార్పులను పరిశీలించడంతో పాటు అక్కడి విశ్వవిద్యాలయాలతో సంయుక్త అవగాహన ఒప్పందాలకు ఈ సమావేశాలలో గీతం డైరక్టర్ చర్చించనున్నారు. ఈ సమావేశాలు మే 30వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు అమెరికాలోని కొలరాడో గల మియామి విశ్వవిద్యాలయంలో జరగనున్నాయి. విదేశీ విద్యార్థులను భారత దేశ విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి ఆకర్షించేలా కేంద్ర ప్రభుత్వం కొద్ది సంవత్సరాల క్రిందట ప్రారంభించిన స్టడీ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ కిషన్‌ఖాజా గీతం విశ్వవిద్యాలయం తరుపున వివిధ దేశాలలో పర్యటించారు. ఆయన కృషి ఫలితంగా దాదాపు 400 మంది విదేశీ విద్యార్థులు ప్రస్తుతం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం హజరు కానున్న అంతర్జాతీయ సమావేశాల ద్వారా భారత్-అమెరికా విశ్వవిద్యాలయాల మధ్య మెరుగైన సంబంధాలకు చర్చలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ప్రొఫెసర్ కిషన్‌ఖాజా ఎంపిక పట్ల గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభినందనలు తెలిపారు.

# ఇంటర్ విద్యార్థులకు గీతం ఫిజియోథెరిపీ పోటీలు

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ఇంటర్మీడియేట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులకు తమ కెరీర్‌పై స్పష్టత కోసం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫిజియోథెరపీ స్కూల్ "మై ఫేవరేట్ హెల్త్ ప్రొఫెషనల్ " పేరిట వ్యాసరచన పోటీలను నిర్వహిస్తోందని పోటీల నిర్వహిక కార్యదర్శి డాక్టర్ ఆర్.రఘువీర్ తెలిపారు. ఇంటర్మీడియట్ తరువాత తాము ఎంచుకునే వృత్తి విద్యలపై ఏ మేరకు అవగాహన ఉందో తెలుసుకునేందుకు ముఖ్యంగా జీవశాస్త్ర కోర్సులు అభ్యసించే వారికోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఇంటినుంచే మొబైల్ లేదా ల్యాబ్‌టాప్ లేదా టాబ్లేట్ ద్వారా ఈ పోటీలలో ఆన్‌లైన్ ద్వారా పాల్గొనవచ్చునన్నారు.

జూన్ 20వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్య జరిగే ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు మే 20వ తేదీ నుంచి ముందుగా తమ పేర్లను నమోదు చేయించుకోవలసి ఉంటుందని సూచించారు. అత్యుత్తమ 10 వ్యాసాలను ఎంపికచేసి బహుమతులు అందజేస్తామని తెలిపారు. వివరాలకు గీతం స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపీని సంప్రదించాల్సిందిగా సూచించారు.

# ప్రతిష్టాత్మక ఐఐఎం అహ్మదాబాద్ లో అడ్మిషన్ కు ఎంపికైన శ్రీకాకుళం జిల్లా అమ్మాయి బొడ్డేపల్లి మానస



శ్రీకాకుళం జిల్లా (విజయభాను న్యూస్) : పలాస మండలం చిన్న బాడాం దరి రాజ పురానికి చెందిన బొడ్డేపల్లి మానస (21) దేశంలోనే అత్యున్నతమైన మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ అహ్మదాబాద్లో ఎంబీఏ చదువుటకు ఎంపికయ్యారు. మానస తండ్రి బొడ్డేపల్లి తులసీరావు విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. తల్లి సౌజన్య గృహిణి. మానస తన ఇంజినీరింగ్ విద్యను ఎన్ ఐ టి తిరుచిరాపల్లిలో అభ్యసించి నాలుగేళ్ల ఇంజనీరింగ్ కోర్సులో అత్యున్నత ప్రతిభ కనబరిచి క్యాంపస్లోని ప్రథమ స్థానంలో నిలిచారు. మొదటి ప్రయత్నంలోనే మానస విజయం పట్ల తల్లిదండ్రులు బంధువులు శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తపరిచారు.

మొదటి పేజీ తరువాయి

# దావోస్ 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' లో పాల్గొంటాం

అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి చెప్పారు. అన్ని ఇంజనీరింగ్ కాలేజ్ లో స్టార్ట్ అప్ ఆలోచనలను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామున్న మంత్రి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా ఉంటుందని హామి ఇచ్చారు. ఈ మూడేళ్ళలలో 20 వేల ఐటి ఉద్యోగులు పెరిగాయిని తెలిపారు.విశాఖ ను ఈ రాష్ట్రానికి ఒక ఐటి హబ్ గా తీర్చిదిద్దుదాం అన్నారు. సంస్థ ఖర్చులు తగ్గించుకునే విధానంగా విశాఖ హెచ్ ఎస్ బి సి తరలిందని తెలిపారు. మన రాష్ట్రానికి మరో ముల్టి నేషనల్ కంపెనీ వచ్చిందన్న సంగతిని ఆయన తెలిపారు. ఇప్పటికే కొన్ని ఇంక్యుబేషన్ సెంటర్స్ ప్రతి నిధులతో మాట్లాడం జరిగిందని,వి ఎం ఆర్ డి ఏ కు చెందిన స్థలాలు, భవనాలు ఇవ్వడానికి చర్చ జరిపాం అని మంత్రి వివరించారు. తూర్పు నావికా దళంలో పరిధి జాతీయ రక్షణ పరమైన అంశాలున్నాయన్నారు. ఈ రాష్ట్రంలో 90 శాతం ఇళ్లకు అందాల్సిన సాయం అందిందన్నారు. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం లో అపూర్వ స్పందన కనిపిస్తోందని మంత్రి అమర్ నాధ్ సంతృప్తిని వ్యక్తం చేశారు. పరిశ్రమలో జరుగుతున్న ప్రమాదాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.రాష్ట్రంలో పోర్ట్‌ల అభివృద్ధి జరుగుతోందని, భావనపాడు, రామయ్య పట్నం పోర్ట్ లు అభివృద్ధి చేస్తున్నాముని మంత్రి చెప్పారు. కాకినాడ పోర్ట్ కు మారి ట్కెం బోర్డ్ నుంచి 50 కోట్లు తెచ్చి అభివృద్ధి చేసాం అని వివరించారు. రాష్ట్రం లో 6 ఎయిర్ పోర్ట్ లు ఉన్నాయని, శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు ఉన్న తీర ప్రాంతాన్ని వినియోగించుకుని అభివృద్ధి దిశలో ప్రయాణం చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

నక్కపల్లి రాంబిల్లి లో ఆరు వేల ఎకరాలు భూసేకరణకు వెళ్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇదే తరహా లో ఓర్వకల్లు లో కూడా పారిశ్రామిక వాడ ల అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్ నాధ్ తెలిపారు. చంద్రబాబు తన వద్ద ఉన్న నల్ల ధనాన్ని ,తెల్లధనం గా మార్చుకోవడానికి దావోస్ పర్యటనలు వాడుకున్నారని మంత్రి అమర్నాథ్ విమర్శించారు.



*ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రెండవసారి రాజ్యసభ సభ్యులుగా నామినేట్ కాబడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డికి తాడేపల్లి లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విశాఖ నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తరుపున శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖ తూర్పు నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ బొండా ఉమా మహేశ్వర రావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ కొట్యాడ సూర్య*

# దిశ యాప్ రిజిస్ట్రేషన్ మెగా మేళా ను విజయవంతం చేయండి

**- 50 వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్**



మాధవధార (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి 'దిశా యాప్' ను ప్రవేశపెట్టి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు . ఈ సందర్భంగా బుధవారం విశాఖపట్నం పోలీస్ అధికారులు దిశా యాప్ రిజిస్ట్రేషన్స్ కొరకు మెగా మేళా నిర్వహించారు. ఈ తరుణంలో పోలీస్ అధికారుల అభ్యర్థన మేరకు 50 వ వార్డ్ కార్పొరేటర్ & స్టాండింగ్ కమిటీ మెంబర్ వావిలపల్లి ప్రసాద్ వార్డ్ మహిళ సంరక్షణ కార్యదర్శులతో కలిసి వార్డ్ లో ఉన్న ప్రజలకు దిశా యాప్ పై అవగాహన కల్పించి ఆ యాప్ యొక్క ఆవశ్యకతను వివరించి,ఇన్స్టాల్ చేయించారు. పోలీస్ వారు నిర్వహించిన మెగా మేళా లో బాగంగా 50 వ వార్డ్ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు వాలంటీర్స్ సుమారు 1300 కు పైగా రిషిస్ట్రేషన్స్ నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేటట్టు చేసిన ప్రతీ ఒక్కరినీ ధన్యవాదాలు తెలియజేశారు. మహిళల భద్రత కోసం ఈ యాప్ ను ప్రవేశపెట్టి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి మహిళా పక్షపాతిగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళా సంరక్షణ కార్యదర్శులు స్వాతి, భాగ్య, అషా, జోష్న, రాధ, వార్డ్ సచివాలయం సిబ్బంది, వార్డ్ వాలంటీర్స్, మరియు తదితరులు పాల్గొన్నారు.



**తెలుగుదేశం పార్టీ శిష్ట కరణం సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు అక్కుమహంతి రాజా బుధవారం విశాఖ నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆయనతోపాటు తెలంగాణ శిష్ట కరణం సేవా సంఘం అధ్యక్షులు, జాతీయ ఓ బి సీ కన్వీనర్ డి.వి. కృష్ణారావు, పీవీటీ రమణ రావు, ఎన్ వెంకటేశ్వర రావు, కె. గౌరి ప్రసాదరావు, బలివాడ సత్యరావు, బాసంగి తిరుపతి రావు తదితరులు ఉన్నారు.**

## గొన్న కళాశాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రాంగణ ఇంటర్వ్యూలు



పరవాడ (విజయభాను న్యూస్) : స్థానిక గొన్న కళాశాల లో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఇంట్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ ఇంటర్వ్యూ కి బిటెక్ మరియు ఎమ్‌బిఎ విద్యార్థులు పాల్గన్నారు. కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలును నిర్వహించారు.

ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో 10 మంది ఎంపికైనరు అని గొన్న కళాశాల సెక్రెటరీ హెంచంద్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్ లో వచ్చిన అవకాశాలు ఉప యోగించుకుని ఉన్నత శిఖరాలు అధరోహిం చాలని కోరుకున్నారు. గొన్న కళాశాలలో విద్యార్ధులకు 100% ప్లేస్ మెంట్స్ వచ్చే విధంగా యాజమాన్యం కృషి చేస్తున్నామని తెలియజేశారు.

## బాటసారుల కోసం..చల్లని మజ్జిగ పంపిణీ
### మొబైల్ చలివేంద్రం ఏర్పాటు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మండుటెండలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రముఖ సంఘసేవకులు,శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కేశనపల్లి నరసింహారావు (కన్నబాబు) మొబైల్ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రీన్ పార్క్ రోడ్ తో పాటు పలు ముఖ్య రద్దీ కూడళ్లలో.. బాటసారులకు, కార్మికులకు కూలీలకు వివేకానంద సేవా సంస్థ సభ్యులు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడంతో బాటసారులు, కార్మికుల తీవ్ర అలసటకు లోనవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భానుడి భగభగలు నుంచి కాస్త ఉపశమనం కల్పించేందుకేఈ మొబైల్ చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలియజేశారు.

ఈ సేవా కార్యక్రమంలో బండారు గజపతి స్వామి, సూరాడ అప్పారావు, వాసుపల్లి ఉమాదేవి, సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడ అమర్ నాధ్ ని కలిసిన ప్రముఖ వ్యాపారవేత్త గవర శ్రీనివాసరావు



సబ్బవరం (విజయభాను న్యూస్) : బుధవారం రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమ ల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాధ్ తన నివాసం లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు సీనియర్ నాయకులు & ప్రముఖ వ్యాపార వేత్త గవర శ్రీనువాసరావు, మహిళా అధ్యక్షరాలు బంతికోల పద్మ, యువ నాయకులు హేమంత్ కలవడం జరిగింది.

## దాసాంజనేయ స్వామికి పంచామృతాభిషేకం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి చతుర్ధ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ దాసాంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం, అనంతరం సహస్ర నామార్చన, సాయంత్రం శ్రీ ఐశ్వర్య లక్మి అమ్మవారికి పుణ్యస్త్రీల స్వహస్తాలతో సామూహిక సహస్ర నామార్చన, కుంకుమ పూజ, శ్రీ దాసాంజనేయ స్వామివారికి హనుమాన్ చాలీసాతో పంచ హారతి వైభవముగా జరిగినట్లు ఆలయ ట్రస్టీలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, ముప్పిరాల అనంతాచార్యులు, మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయని తెలిపారు . ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల. సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీ రామచంద్ర మూర్తి, కలిగొట్ల వెంకట భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, వి. తాతాజి లు పాల్గొన్నారు.

## ప్రత్యేక వివాహ ఆభరణాల ప్రదర్శన, అమ్మకం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ ప్రజల మదిని దోచే ప్రత్యేక వివాహ ఆభరణాల శ్రేణితో మూడురోజుల(మే 18,19,20) ప్రదర్శన, అమ్మకంప్రారంభించినట్లు పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుశాల్ కుమార్ కంకరియా తెలిపారు.బుధవారం విశాఖపట్నం వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల తదితర ప్రముఖుల చేతుల మీదుగా మూడు రోజుల ఎగ్జిబిషన్ కమ్ సేల్ ప్రారంభించారు. వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్స్ ఎగ్జిబిషన్ ను నగల ప్రియులందరూ తప్పక సందర్శించవలసిన ప్రదేశమన్నారు. అబ్బురపరిచే డైమండ్ బ్రైడల్ ఆభరణాలను సరికొత్త, ఆకర్షణీయమైన డిజైన్లలో మునుపెన్నడూ చూడని విస్తృత శ్రేణిని విశాఖ వాసులకు పరిచయం చేసారని నిర్వాహకులను అభినందించారు. ప్రముఖ ఫ్యాషన్ ఇన్ఫ్లుయెన్సర్ అల్కానంద బోడపాటి మాట్లాడుతూ అద్భుతమైన ప్రదర్శనలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుశాల్ కుమార్ కంకరియా మాట్లాడుతూ విశాఖలో విశిష్టమైన ఆభరణాల ప్రదర్శనను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వధువులు,తోడి పెళ్లికూతుళ్లు,నగల ప్రియులందరూ తప్పక తమ ప్రదర్శనను సందర్శించాలని కోరారు. వినియోగారులు ప్రత్యేక సందర్భాలలో అత్యుత్తమమైన ఆభరణాలను కొనుగోలు చేయడంలో సరైన ఎంపికలు చేసుకోవాలని తమ ప్రదర్శనలో ప్రదర్శించబడే డిజైన్లు అత్యుత్తమ నాణ్యత మరియు సరసమైన ధరలలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ సందర్శించే ప్రతీ వినియోగ దారుడు అద్భుతమైన అనుభూతి చెందుతారని కుశాల్ కుమార్ కంకరియా విశ్వాసం వ్యక్తం చేశారు.

## శ్రీ పోలమాంబ ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లా ఫుట్ బాల్ అసోసియేసన్ అధ్యర్యంలో. శ్రీ పోల మాంబ ఫుట్ బాల్ క్లబ్ చిట్టివలస గ్రౌండ్ లో బుదవారం నుండి నెల రోజుల పాటు ఫుట్ బాల్ సమ్మర్ క్యాంపు నిర్వహించ నున్నట్లు శ్రీ పోలమాంబ క్లబ్ కార్యదర్శి అక్కర మాని చినబాబు తెలిపారు. వీరికి కోచ్ లు బోర.చిన్నరెడ్డి, బి.ఆనంద్ లు అందజేస్తారని తెలిపారు. బుధ వారం నుంచి జూన్ 18 వరకు జరగబోయే ఈ సమ్మర్ క్యాంపు లో పాల్గొన్న క్రీడాకారులకు రోజు పాలు,గుడ్లు ఇవ్వబడుననీ క్లబ్ సెక్రటరీ అక్కరమాని చినబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామి కృష్ణ, జడ్సన్, రాంజీ ,మహేష్, మోషే, మురళి,శివ,వెంకట్,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీలో ఎంపీ జివిఎల్ కి వినతిపత్రం అందజేసిన కేఎన్ఆర్



గాజువాక (విజయభాను న్యూస్ ): విశాఖ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జూన్ నెల 3 నుండి 5 వరకు జరగబోయే జాతీయ స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలకు గౌరవ అతిదిగా విచ్చేయాలని కోరుతూ ఆహ్వానం పలికి అన్ని విదాల సహాయసహకారాలు అందించాలని ఢిల్లీ లో బీజేపీ ఎంపి జీవి ఎల్ నరసింహారావు ను కలిసి కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ తన వినతి మేరకు వెంటనే స్పందించి కేంధ్ర ప్రభుత్వ సంస్థలైన విశాఖ పోర్టు ,హెచ్ పి సి ఎల్ , స్టీల్ ప్లాంట్ , హిందూస్థాన్ షిప్ యార్డు,బిహెచ్ సి ఎల్ వంటి సంస్థలకు సిఫార్సు లెటరు ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న గొప్ప నాయకులు గౌరవ ఎంపి జివిఎల్ నరసింహారావుకు తమ కిక్ భాక్సింగ్ రాష్ట్ర సంఘం తరపున ధన్యవాదాలు తెలిపుతూ సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ డి బి మెంబరు సిరసపల్లి నూకరాజు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పధకాలు
### ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు
### ఉత్సాహంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం ముషిడిపల్లి గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, మండల జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉగ్రోకుల గంగా భవాని అప్పారావు, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులును వెంటబెట్టుకొని గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం ఈ కార్యక్రమంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్ళి ప్రజలతో మమేకమై జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో, ప్రతి కుటుంబం ను కలిసి నేను ప్రభుత్వము నుండి వచ్చాను జగన్ మోహన్ రెడ్డి సహకారంతో వారి నాయకత్వములో



ముఖ్యమంత్రి నేరుగా గడప గడపకు ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా మీ వద్దకు వెళ్లి మీ కష్ట సుఖాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి అందిస్తున్నా పథకాలను మీకు ఎంత మేర అందుతున్నయో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేయుటకు మేము సిద్ధంగా ఉన్నామని మంత్రి చెప్పడంతో ప్రజలందరు జగన్ మోహన్ రెడ్డి వల్ల వారి ప్రభుత్వం వల్ల చాలా సంతోషంగా ఉన్నామని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వారి నాయకత్వము మాకు ఉండాలని, మేము పేదరికంనుండి నెట్టుకు రావడానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాకు అవసరమని ముఖ్యమంత్రి జగన్, మంత్రి బూడికి ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడేపు రాము,స్థానిక సర్పంచ్ మతాల దేముడమ్మ, ఎంపీటీసీ బొడ్డు లక్ష్మి,మండలం లో ఉన్న అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


# విజయభాను సంపాదకీయం

## సుప్రీం నిర్ణయం

వలస కాలం నాటి రాజద్రోహ చట్టాన్ని తాత్కా లికంగా పక్కకుపెట్టాలన్న సుప్రీంకోర్టు ఆదేశం ప్రశంస నీయమైనది. తుది నిర్ణయం వెలువడే వరకూ భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 124 ఎ కింద కేసులు నమోదు చేయకూడదని జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని బెంచి ఆదేశించడం స్వాగతించవలసిన పరిణామం. ఇప్పటికే ఈ సెక్షన్ కింద నేరారోపణలు ఎదుర్కొంటూ జైళ్ళలో మగ్గుతున్నవారిని బెయిల్ మీద బయటకు తెచ్చే ఏర్పాట్లు చేయమని కూడ ధర్మాసనం ఆదేశించింది. మధ్యంతర తీర్పే అయినప్పటికీ, తుదితీర్పులో ఏమిచెబుతారన్నది అటుంచితే, ప్రభుత్వం చేతిలోనుంచి ఓ బలమైన ఆయుధాన్ని తాత్కాలికంగానైనా లాగేసినందుకు మెచ్చుకోవలసిందే.ఈ కేసుకు సంబంధించి మోదీ ప్రభుత్వం అతితెలివి ప్రదర్శించబోయిందని, ప్రధాన న్యాయమూర్తి ఈ ఉత్తర్వు లతో తగిన విరుగుడు మందు వేశారని కొందరి విశ్లేషణ. నిన్నమొన్నటివరకూ రాజద్రోహచట్టం అవశ్యమని మాత్రమే కేంద్రం వాదన. దుర్వినియోగం జరుగుతున్నదని అనుకుంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చునని కేంద్రం చెబుతూ వచ్చింది. ఈ కేసు విచారణకు స్వీకరిస్తూ కేంద్రానికి నోటీసులు ఇస్తున్న సందర్భంలోనే ఈ చట్టంపై సుప్రీంకోర్టు కఠినమైన వ్యాఖ్యలు చేసింది. దాని దుర్వినియోగం తీవ్ర స్థాయిలో సాగుతున్నదన్న పిటిషనర్ల అభిప్రాయాన్ని న్యాయ స్థానం కూడా వ్యక్తంచేసింది. స్వాతంత్రోద్యమాన్ని అణచివేసేం దుకు ఉద్దేశించిన, గాంధీ, తిలక్ వంటివారిపై ప్రయోగించిన ఈ బ్రిటిష్ వారి చట్టం అమతోత్సవ భారతంలో అవసరమా? అని ప్రధాన న్యాయమూర్తి అప్పట్లోనే అడిగారు. ఎడిటర్స్ గిల్డ్, మాజీ మేజర్ జనరల్ ఎస్.జి. వొంబాట్కరే, తణమూల్ ఎంపీ మొహువా మొయిత్రా తమ పిటిషన్లలో కనీసం బెయిల్ కు కూడా అవకాశం లేని ఈ చట్టాన్ని ప్రభుత్వం అసమ్మతిని అణచడానికి ఉపయోగిస్తున్నదనీ, వాక్ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛనూ దెబ్బతీస్తున్నదని ఆరోపించారు. శనివారం సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్ లో సైతం ప్రభుత్వం ఈ చట్టాన్ని సమర్థించుకొచ్చింది. కానీ, సోమవారం దాఖలు చేసిన అఫిడవిట్ లో ఇందుకు పూర్తి భిన్నమైన ఒక సరికొత్త వైఖరి ప్రదర్శించింది. చట్టం మంచిచెడ్డలను నిగ్గుతేల్చే, నిబంధనల చెల్లుబాటును పరిశీలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అనవసరంగా తన టైమ్ వేస్టు చేసుకోనక్క రలేదనీ, ఆ పని కేంద్ర ప్రభుత్వమే చేపట్టబోతున్నదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పుకొచ్చారు. ఇక పిటిషన్లపై విచారణ అవ సరం లేదనీ, ముగించేయమని అన్నారాయన. ఎన్నో అనవసర చట్టాలను రద్దుచేసి, వందలాది నిబంధనలను ఎత్తిపారేసిన నరేంద్ర మోదీకి ప్రజాస్వామ్యం మీదా, పౌరహక్కుల మీదా అపార ప్రేమాభిమానాలున్నాయనీ, ఆయన వ్యక్తిగతంగా హక్కుల పరిరక్షణకు కట్టుబడ్డారని కేంద్రం న్యాయవాది చెప్పు కొచ్చారు. కోర్టులు తమకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేస్తాయని అర్థమైనప్పుడు ప్రభుత్వాలు ఇలా వ్యూహాత్మకంగా అడుగులు వేయడం కద్దు. కేంద్రం అతితెలివి ప్రదర్శి స్తున్నదనీ, సమీక్ష ఉద్దేశం దానికి లేనేలేదనీ, సమస్యను న్యాయస్థానం చేతిలో నుంచి లాగేసి, పునఃపరిశీలన పేరిట ఏ నిర్ణయమూ చేయకుండా ఏళ్ళకు ఏళ్ళు సాగదీయడం దీని పరమోద్దేశమని పిటిషనర్ల అనుమానం. బీజేపీ ఇన్నేళ్ళలోనూ ఈ చట్టాన్ని మరింత దుర్వినియోగం చేసింది తప్ప ఎన్నడూ దానికి వ్యతిరేకంగా నోరువిప్పలేదు. ఈ కారణంగానే కాబోలు, న్యాయస్థానం మంగళవారం ప్రభుత్వాన్ని మరింత ఇరకాటం లోకి నెట్టింది. సదరు సమీక్ష ఎప్పటిలోగా పూర్తవుతుందని ప్రశ్నించి, అంతవరకూ చట్టం దుర్వి నియోగాన్ని నివారించ డానికి వీలుగా దాని కింద కేసులు నమోదుచేయకపోవడం గురించి అడిగింది. ఒక శిక్షాస్మృతిని ఉపయోగించవద్దని దేశచరిత్రలో సుప్రీంకోర్టు ఎన్నడూ ఆదేశించలేదని సొలిసిటర్ జనరల్ గుర్తుచేశారు కూడా. కేంద్రం ప్రతిపాదనలు, పిటి షనర్ల వాదనల అనంతరం న్యాయస్థానం జారీ చేసిన ఈ మధ్యంతర ఉత్తర్వుల్లో విస్పష్టమైన ఆదేశాలకంటే ఆశా భావాలు, అభ్యర్థనలే అధికమన్న ఆరోపణలను అటుంచితే, అది ఒక మేలిమలుపే. సెక్షన్ 124 ఎ ఒక్కటీ తాత్కాలికంగా పక్కన పెట్టినా పెద్ద ఫలితం ఉండదనీ, మరో నాలుగైదు సెక్షన్లు కలిపి పెట్టిన కేసులే అధికమని హక్కుల సంఘాలు గుర్తు చేస్తున్నాయి. అందువల్ల సుప్రీం ఆశించిన రీతిలో త్వరితగతిన బెయిల్ కు అవకాశం ఉండకపోవచ్చు. కానీ, కొద్దికాలంపాటు కేంద్రానికీ, రాష్ట్రానికీ ఈ ఉత్తర్వులు కొంతలో కొంత సంకెళ్ళు వేస్తాయి కనుక సంతోషించాలి.



అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ కేంద్రలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించిన కల్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవాలయం కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ వైకాపా అనుబంధ విభాగాల ఇంచార్జి, వి.విజయసాయిరెడ్డి రెండవసారి రాజ్యసభ సభ్యునిగా నియమితులైన శుభ సందర్భంగా తాడేపల్లిలోని ఆయన నివాసంలో నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రముఖ రియల్ వ్యాపారి హైవే వెంచర్స్ అధినేత డాక్టర్ చింతాడ హేమా రావు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మిలీనియం శ్రీధర్ రెడ్డి, విజయభాను తెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్ చిన్నబాబు సనపల తదితరులు.

## మహిళా రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహిళల రక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన దిశా ఎస్. ఓ. ఎస్ యాప్ ను నగరంలో ప్రతీ మహిళా ఉపయోగించుకోవాలనే ఉద్దేశం తో ఈ రోజు విశాఖపట్నం పోలీస్ వారు దిశా ఎస్. ఓ. ఎస్ యాప్ రెజిస్ట్రేషన్స్ మెగా డ్రైవ్ ను నిర్వహించడం జరిగింది . ఈ డ్రైవ్ లో భాగంగా ఈ ఒక్క రోజులోనే ఇప్పటివరకు లక్ష ఇరవై ఆరువేల రెజిస్ట్రేషన్స్ ను మహిళలతో చేయించడం జరిగింది. ప్రతీ పోలీస్ స్టేషన్స్ పరిధిలోనూ దీనిని ఒక ప్రత్యేక కార్యక్రమం గా నిర్వహించి దానిలో వాలంటీర్స్ ను అంగన్వాడీ కార్యకర్తలను సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్స్ కూడా పాలుపంచుకొని ప్రతి ఒక్క మహిళతో ఈ యాప్ ని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. దీని అవగాహనా సదస్సులో భాగంగా బుధవారం వీ ఏం ఆర్ డి ఏ చిల్డ్రన్ ఏరినా లో ఒక ప్రత్యేక కార్యక్రమం కూడా నగర పోలీస్ కమీషనర్ వారు నిర్వహించారు . దీనికి నగర మొదటి మహిళా అయినా హెచ్.డబ్ల్యు.మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,వీ ఏం ఆర్ డి ఏ చైర్ పర్సన్ విజయ నిర్మల, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, డీసీపీ, జీవీఎంసీ కమీషనర్ మరియు నగర ప్రముఖులు మరియు నగరం లో వున్నా మహిళా కార్పొరేటర్లు హాజరు అయి దిశా SOS App యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు . ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు నగర పోలీస్ కమీషనర్ గారు అందరికి ధన్యవాదములు తెలియచేసారు మరియు ఈ దిశా SOS అప్ ను ప్రతీ ఒక్క మహిళా ఆపదలో వుండే సమయంలో తప్పని సరిగా ఉపయోగించాలని విజ్ఞప్తి చేసారు .

## కవి సమయం

### స్నేహితుడు

నా స్నేహితుడు వరం
మూడ్ ఎప్పుడూ గరం గరం
గర్ల్‌ఫ్రెండ్‌తో ఆడుతుంటాడు సరసం
చదువంటే విరసం
నచ్చిన వంటకం పాయసం
ఎప్పుడూ చెప్పించుకుంటాడు జోస్యం
బలాదూర్‌గా తిరగడం ఇష్టం
తెస్తాడు ఇంటికెంతో కష్టం
చేసిన ప్రతీ వ్యాపారంలో నష్టం
ఏ పనికీ వుండకూడదు ఇష్టం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : వైశాఖ ; తిథి: చవితి రా.12.49; మూల ఉ.9.31
ఉ.వ.8.02ల 9.31; సా.వ.6.27ల 7.56.

గురువారం
19 -05-2022

a **మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

b **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

c **మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

d **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

e **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

f **కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

h **వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

i **ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం ఆర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.


j **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

k **కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

L **మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

## సంకీర్తన



**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ వైకుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయం భూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశు డని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధి పతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యా ధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణ దేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనా నంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రిత మవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

# సచివాలయ సిబ్బందికి పరికరాలు అందజేత



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ ఎం.పి.పి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు చేతులు మీదుగా సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ లు కు బయోమెట్రిక్ డివైస్ లు, ఏ.న్.ఎం లు కు ఆరోగ్య మిత్ర యప్రోన్ లు ను అందచెయ్యడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, ఎం.పి.డి.ఓ హేమ సుందర రావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు ,పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, పైల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కెఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందులనాగరాజు చేస్తున్న సేవాకార్యాక్రమాల పట్ల విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం 33 వ వార్డు బంగారుమెట్ట కు చెందిన రాము,లక్ష్మి దంపతుల కుమార్తె సాహితి వివాహం సందర్భంగా వారి ఇంటికి వెళ్లిన నాగరాజు వధువుకు తాళిబొట్టు, పట్టుచీర,పసుపు కుంకుమలు బహూకరించి ఆశీర్వదించారు. నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైనవారికి సహాయం చేస్తానని నాగరాజు ప్రకటించారు.తమ కుమార్తె వివాహానికి తాళిబొట్టుపట్టుచీర బహు కరించి తమ కుటుంబానికి అండగా నిలిచిన నాగ రాజుకు వధువు తల్లితండ్రులు, కుటుంబసభ్యులు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరి శ్రీను,షాజన్,పాల్, శ్యాం,రమేష్ పాడి, డాల్ఫిన్ శంకర్,ప్రవీణ్,శివ, దుర్గ,జాన్సీ,ఉమ,అలేఖ్య,కుమారి, కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైస్ కందుల కేదార్నాథ్,32 వార్డు వైసీపీ ఇంచార్జ్ బద్రీనాథ్ పాల్గొన్నారు.



# నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం

### బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బుజ్జి బాబు

అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలంలో గల టొకూరు పంచాయతీ సిసాగుడ గ్రామములో బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంను ఉద్దేశించి బుజ్జిబాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు పాత పద్ధతి ప్రకారమే అమలు చేయాలని డిమాండ్ చేశారు, అదే విధంగా రాష్ట్రములో అన్ని వస్తువుల రేట్లు అధి కంగా పెంచి పేద ప్రజల మీద భారం మోపడం అన్యాయం అని మాపార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు 1,రోజువారి కూలీ 600 వరకు పెంచాలి 2,పని ముట్లూ పంపిణీ చేయాలి 3,ఒక్క పూట మాత్రమే పని జరగాలి 4,పని ప్రదేశంలో ప్రమాదము జరిగినపుడు ఇన్సూరెన్స్ వెంటనే అమలు చెయ్యాలి 5,ఒక జాబ్ కార్డు కు 250 రోజులు పని దినాలు కల్పించాలని రాష్ట్ర,మరియు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులుజోగులు,ఆనంద్,నవమర్డి దొన్ను,సారా దొన్ను,సారా సోము,కిల్లోక్రిష్ణ, సుబ్రమణ్యం,కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# రెండు కుటుంబాల మధ్య గొడవ- వ్యక్తి మృతి



మధురవాడ (విజయభాను న్యూస్): రెండు కుటుంబాల మధ్య వివాదం చివరకు వ్యక్తి మృతికి దారితీసిన ఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం మహా విశాఖ 7వార్డు పరిధి వాంబే కాలనీ లో బ్లాక్ 10 జీఎఫ్ 5 లో నివాసముంటూ పాన్ షాప్ నడుపుకుంటున్న తాత బాలసుధాకర్ శనివారం తన పక్కింట్లో నివాసముంటున్న మర్రి కాళిదాసు ఇంట్లో జరుగుతున్న గొడవ కు సంబంధించి మాట్లాడుతుండగా ఇంతలోనే కాళిదాసు బావ ఇజ్జు వెంకట రమణ బాలసుధాకర్ పై ఇనుప రాడ్తో దాడి చేయడంతో బలమైన గాయాలు పాలయ్యాడు. ఆదివారం బాల సుధాకర్ తన మామయ్య రాము తో కలిసి వైద్యం నిమిత్తం ఆస్పత్రికి వెళ్తుండగా మరోసారి విచక్షణ రహితంగా వెంకటరమణ చాకుతో దాడి చేశారని, దాడిలో తీవ్రంగా గాయపడిన మామా అల్లుడు లను చికిత్స నిమిత్తం తరలించారు చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన మంగళవారం బాలసుధాకర్ ఆరోగ్యం ఆందోళనకరంగా మారడంతో స్థానికంగా ఉన్న గాయత్రి హాస్పిటల్ తరలించారని కానీ పరిస్థితి విషమించడంతో కేజీహెచ్కు తరలించారు కానీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై మృతుడు అత్తగారు దాసరి కాంతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు.

# మృత్యువునకు హారంగా మారిన సరియా వాటర్ ఫాల్స్

అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం, జీనబాడు పంచాయతీ పరిధిలో సరియా వాటర్ ఫాల్స్మృత్యువునకు హారంగా మారింది. అనంతగిరి పోలీస్ శాఖ, జీనబాడు పంచాయతీ వారు సయక్తంగా ఎన్ని రక్షణ చర్యలు చేపట్టిన పర్యాటకులు, చూపరులు వాటిని పట్టించు కోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.రక్షణ చర్యలులో భాగంగా సుమారు 8 నెలలుగా ఎటువంటి అవాంచనియ సంఘటనలు సరియా జలపాతంలో చోటుచేసుకోలేదు.గతంలో వాటర్ ఫాల్స్ లో జరిగిన వరుస సంఘటనలు మరచి పోతున్న తరుణంలో నిన్న మంగళవారం సాయంత్రం విశాఖ పట్నానికి చెందిన చైతన్య (17), దుక్క సాయి(40)అనే ఇద్దరు యువకులు మంగళవారం సాయంత్రం గల్లంతు అయ్యారు. నలుగురు స్నేహితులతో కలిసి సరియా జలపాతన్ని చూసేందుకు వెళ్లగా చైతన్య ప్రమాదవాసత్తు జారీ పడటంతో అతనిని కాపాడేందుకు ప్రయత్నించిన సాయి కూడ కనిపించకుండా పోయాడు.తోటి స్నేహితులు, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాలేదు.ఈ సందర్భంగా సంఘటన కు సంబందిత అనంతగిరి ఎస్.ఐ కె.రాము మాట్లాడుతూ..!!ఘటన పై కేసు నమోదుచేసి అన్ని కోణాలపై ద్రుష్టి సారించి దర్యాప్తు నిర్వహిస్తామన్నారు, బుధవారం సంఘటన స్థలానికి చేరుకున్నామని ఎస్.ఐ,కె.రాము తెలిపారు. అనంతగిరి పోలీస్ వారి ఆధ్వర్యంలో మృతుల కుటుంబ సభ్యుల సమక్షంలో రెవిన్యూ, పంచాయతీ, స్థానికులు ,పోలీస్ వాలంటీర్స్ సహాయం తోతెల్లవారు జాము నుండి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన అనంతరం ఉదయం 8 గంటలకు మృతదేహాలను గుర్తించి బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం సమీపంలో గల చోడవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు పంపించి పోస్టు మార్డరము అనంతరము మృతుల బంధువులకు అప్పగించడమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మృతుల కుటుంబ సభ్యులు,పోలీస్ వాలంటీర్లు, సలుగు గంగునాయుడు,మాజీ ఉప సర్పంచ్ జి.సురేష్, రెవిన్యూతలయారీ,సచివాలయ వాలంటీర్, సరియా గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దిశ యాప్ మెగా స్పెషల్ డ్రైవ్ పై అవగాహన సదస్సు - ఎస్పీ రవీంద్రనాథ్ బాబు - ముఖ్య అతిధులుగా కలెక్టర్, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే




అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ అన్నవరం స్థానిక బైపాస్ రోడ్ నందు గల ఒన్ రెస్టారెంట్ నందు దిశ యాప్ మెగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సుమారు 70,000 మంది మహిళలతో , విద్యార్థినిలతో దిశ యాప్ ను డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్లు చేయించిన కాకినాడ జిల్లా పోలీసులు. కాకినాడ జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు వారి ఆదేశాల ప్రకారం, జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న మహిళలకు రక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన "దిశ యాప్ మెగా డ్రైవ్" నిర్వహించి,జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఉన్నత పోలీసు అధికారుల నుంచి క్రింద స్తాయి అధికారులందరూ కలిసి ఒక్క రోజులో దిశ యాప్ను 70,000 మంది మహిళలు,విద్యర్దినిలతో తమ మొబైల్లలో డౌన్లోడ్ చేసుకోనే విధంగా దిశ యాప్ విశిష్టతను వివరించి రిజిస్ట్రేషన్ చేయించడము జరిగింది. ది.18-05-2022 వ తేదీన నిర్వహించిన ఈ మెగా స్పెషల్ డ్రైవ్ నందు కాకినాడ జిల్లా పోలీసు సిబ్బంది, అధికారులు,మహిళా పోలీసులు కలసి సుమారు 200 లకు పైగా టీములుగా ఏర్పడి,జిల్లాలో అన్ని మండలాలకు చెందిన అంగన్వాడీ,ఆశా వర్కర్స్ అందరి సహకారంతో జిల్లాలో ఉన్న అన్ని స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలు, సినిమా హాల్స్, షాపింగ్ మాల్స్,బస్ స్టేషన్,రైల్వే స్టేషన్,మార్కెట్స్,హొటల్స్, లాడ్జీలు నందు మరియు ఇతర ప్రాంతాలలో ఈ దిశ యాప్ మెగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ మహిళల భద్రత మరియు సంరక్షణ కొరకు దిశా యాప్ అనేది మహిళల చేతిలో ఉన్న ఆయుధం లాంటిదని,ఆపద సమయాలలో రక్షణ కొరకు మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు దిశయాప్ తప్పనిసరిగా వారి స్మార్ట్ ఫోన్ నందు డౌన్లోడ్ చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలుపుతూ ఒక్క రోజులో సుమారు 70,000 మంది మహిళలు, విద్యార్థినిలతో దిశ యాప్ ను డౌన్లోడ్ చేయించి ఆవగాహన కల్పించిన కాకినాడ జిల్లా పోలీసు అధికారులను సిబ్బందిని, మహిళ పోలీసులను మరియు అంగనవాడి, ఆశా వర్కర్స్ అందరిని జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు అభినందించారు.ఈ కార్యక్రమం ఇకపై ప్రతి నెలలో ఒకరోజు ప్రత్యేకంగా జరుపబడునని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా,రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి.రాజా,కాకినాడ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వంగా.గీతా విశ్వనాథ్,ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్,అడిషన్ ఎస్పీ అరిటాకుల.శ్రీనివాస్, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు,స్థానిక ఎస్సై,శోభన్ కుమార్,అడిషనల్ ఎస్సై అజయ్ బాబు,మరియు తుని,ప్రత్తిపాడు,ఏలేశ్వరం ఎస్సైలు మరియు స్థానిక గ్రామ సర్పంచి శెట్టిబత్తుల.కుమార్ రాజా మరియు స్థానిక వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు" హారతులు పట్టిన తూర్పు నియోజకవర్గ ప్రజలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం ఆమె తూర్పు నియోజకవర్గం 9వ వార్డు పరిధిలోని ఎస్సీ-ఎస్టీ కాలనీ, రెవిన్యూ కాలనీ, పోలీస్ క్వార్టర్స్ తదితర ప్రాంతాలలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ కె.స్వాతితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టి హారతులతో స్వాగతం పలికారని, తిలకం దిద్దారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని గూర్చి వివరించారు. ఇచ్చిన హామీలలో 95 శాతం పూర్తి చేశామని, ప్రతి ఇంటికి వెళ్లి తెలియపరిచారు. అర్హత ఉండి ఇంకా సంక్షేమ పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే వెంటనే తెలియపరచాలని తెలిపారు. అంతేకాకుండా వార్డుకు ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులను కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని, నేడు ప్రతి పేదవాడు జగనన్న సంక్షేమ పథకాలు వలన మూడు పూటలా అన్నం తినగలుగుతున్నాడని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలను సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయా అని అడిగారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు మా అందరికీ ఇంటి వద్దకే అందుతున్నాయని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలన్నీ ఇంటికి చేరే విధంగా ప్రవేశపెట్టారని, వాలంటరీ అనే గొప్ప వ్యవస్థను తీసుకొచ్చి అవ్వాతాతలకు ప్రతి నెల ఒకటవ తేదీన సూర్యుడు ఉదయించక మునుపే తలుపు తట్టి చిరునవ్వుతో పింఛను అందిస్తున్నామని, ఇటువంటి ముఖ్యమంత్రి పది కాలాలపాటు చల్లగా ఉండాలని దీవిస్తున్నామని మేయర్ కు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్తకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అక్రమాని రోహిణి, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, అక్రమాని వెంకట్రావు, దాస్, అధిక సంఖ్యలో వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చెయ్యేరులో రొయ్యల దొంగల హల్ చల్ పట్టుకున్న ఆక్వా రైతులు - పోలీసులకు ఫిర్యాదు

కాట్రేనికోన : మండలం లో రొయ్యల చెరువుల కు ప్రసిద్ధిగాంచిన చెయ్యేరు ఆక్వా రైతులకు కష్టాలు తప్పడం లేదు 2 రోజుల క్రితం గుబ్బల సత్యనారాయణ అనే ఆక్వా రైతు చెరువులో విషం కలపడం ద్వారా సుమారు 10 లక్షలు నష్టం మిగిల్చారు తాజాగా కాట్రేనికోన కు చెందిన కొంతమంది ఏ సూరిబాబు చెరువులకు సంబంధించి దొంగలు 30 కౌంట్ రొయ్యలను వేటాడుతుండగా రైతులు పట్టుకున్నారు అయితే దొంగతనంగా రొయ్యలను వేటాడుతున్న వారు ఈ చెరువు వద్ద కాపలా దారులుగా పని చేయడం గమనార్హం బాధిత రైతులు కాట్రేనికోన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం వీరు ఎంత కాలం నుండి రొయ్యల దొంగతనాలకు పాల్పడుతున్నారు ఎవరికి అమ్ముతున్నారు అనే విషయాలను పోలీసులు విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని బాధిత రైతులు కోరుకుంటున్నారు.

# నిర్మాణ దశలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిర్మాణ దశలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలను జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పరిశీలించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-5 పరిధిలొని సుబ్బలక్ష్మి నగర్, ఎఎస్ఆర్ నగర్, ఇందిరా నగర్, శివ నగర్ తదితర ప్రాంతలలో నిర్మిస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణపు పనులు పూర్తి చేయాలని,ల కొన్ని చోట్ల విద్యుత్, ఫ్లోరింగ్ పనులు మాత్రమే ఉన్నందున త్వరితగతిన పూర్తిచేసి జూన్ నెలాఖరు నాటికి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావలని సంబంధిత కాంట్రాక్టరును, ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. పనుల పురోగతిలో భాగంగా ఇంకా ఏమైనా పనులు మిగిలిఉన్నయెడల తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎఎస్అర్ నగర్ లో ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడంలేదని రోడ్లు, కాలువలను శుభ్రం చేయడం లేదని, స్థానికుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిషేధిత ప్లాస్టిక్ ను అమ్మే దుకాణాల నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశించారు. వ్యర్థాలు తరలించే వాహనాలు, రూట్ మ్యాపు ప్రకారం సమయానికే పాయింట్ వారిగా వస్తున్నాయని ఆరా తీశారు. ప్రతి రోజు ప్రతి వాహనం మూడు ట్రిప్పులు వేయాలని, సమయం చాలడం లేదని, చెత్తను రోడ్డుపై వదిలితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేడు పరవాడలో
# మారువారం ముత్యాలమ్మ తల్లి పండుగ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ బ్రాహ్మణి ముత్యాలమ్మ తల్లి అమ్మ వారి మారు వారం పండుగ మహోత్సవం సందర్భంగా నేడు మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించబడును. కావున భక్తులు యావన్మంది విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిం చాలానీ ముత్యాలమ్మ తల్లి ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు. . సాయంత్రం ఏడు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించబడును అని అన్నారు. కావున ప్రేక్షకులు యావన్మంది విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈసందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు.

# విశాఖలో క్రికెట్ పండగ






మధురవాడ ( విజయభాను న్యూస్ ) : నగరంలో క్రికెట్ ప్రేమికులకు పండుగ వాతావరణం మొదలైంది. చాల కాలం కరోనా తరువాత జరుగుతున్నా మ్యాచ్ అభిమానులను సందడి చేయనుంది, భరత్- సౌత్ ఆఫ్రికా టి -20 మ్యాచ్ కి పి ఎం పాలెం ఏసిఏ- విడిసిఎ స్టేడియం వేదిక కానున్నది. జూన్ 14 వ తేదీన ఇండియా- సౌత్ ఆఫ్రికా టి -20, 3వ మ్యాచ్ జరుగనుంది.దీనికి సంబంధించిన ఏర్పాట్లు పై బుధవారం స్టేడియం అవరణలో నిర్వాహక కమిటీ పత్రిక సమావేశం నిర్వహించారు. ముందుగా ఏ సి ఎ ట్రెజరర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 14 వ తేదీన జరుగునున్న ఇండియా- సౌత్ ఆఫ్రికా టి -20, 3వ మ్యాచ్ ను విశాఖకు కేటాయించినందుకు బీసీసీఐ కి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తలెత్తిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులూ లేకుండా మ్యాచ్ లను నిర్వహించనున్నామనీ అన్నారు. సుదీర్ఘ ప్రాంతాల నుండి ప్రయాణం చేసి వస్తున్న క్రికెట్ అభిమానులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.250 రూపాయలు నుండి 5 వేల రూపాయలు మధ్యలో వివిధ రెట్లు ధరలలో టికెట్లను అందుబాటులోకి పెట్టమని పేర్కొన్నారు. 27 వేల మందికి పైగా స్టేడియం సామర్థ్యం కలిగి ఉందని అన్నారు. ఆన్లైన్ ద్వారా టికెట్ లను విక్రయించేందుకు బీసీసీఐ నిర్ణయం తీసుకుందని, గతంలో బ్లాక్ లో ఎక్కువ టికెట్స్ బయటకు వెళు న్నాయి అనే వాదనలు పరిగణలోకి తీసుకుని ఈసారి రెండు వారాల ముందు నుంచి టికెట్స్ ఆన్లైన్ లో పెడతామని తెలిపారు. అనంతరం సిపి శ్రీకాంత్ మాట్లాడుతూ ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.మ్యాచ్ జరిగే తేదీల లో క్రికెట్ స్టేడియం అవరణలో ,ప్లేయర్స్ ఉండే ప్రదేశాల్లో కూడా కటినమైన సెక్యూరిటీని ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో జివిఎంసి కమిషనర్ జి.లక్ష్మి షా, జాయింట్ కలెక్టర్, ఎ సి ఎ సి ఈ ఓ వెంకట శివ రెడ్డి,వి డి సి ఎ ప్రెసిడెంట్ విష్ణు కుమార్ రాజు, ఇతర విభాగాల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# జగన్ అన్న సైనికులుగా ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నాం

## - మాపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు రుణపడి ఉంటాను.
## - వజ్రపు కొత్తూరు మండలం లో గడపగడపకు కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు




వజ్రపుకొత్తూరు (విజయభాను న్యూస్) : వజ్రపుకొత్తూరు మండలం పెద్ద మురహారిపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. ముందుగా పూండి గ్రామంలో స్వర్గీయ వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం పూండి నుండి బైక్ ర్యాలీ గా పెద్దమురహరిపురం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్ద మురహరిపురం గ్రామంలో నూతనంగా నిర్మాణమైన పాల సేకరణ కేంద్రం భూమి పూజ చేసి, అనంతరం గ్రామదేవతకు గ్రామ పెద్దలు మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద మురహరిపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సుమారు 35 మందికి పైబడి తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరవ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ ఇంత మండుటెండలో మేము మా జగనన్న సైనికులుగా పనిచేస్తున్నాము. గానీ ఇంత మండుటెండను సైతం ఎంతో సమయం నుంచి నా కోసం వేచి ఉండటం, ఇంత సమయమైనా ఎంతో ఉత్సాహంతో వేచివున్న మీ అందరికీ చేతులెత్తి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు.

అలాగే నేను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి నాపై మీరు చూపుతున్న ప్రేమాభిమానాలకు ఈ పెద్ద మురహారిపురం ప్రజలకు ఋణపడి ఉంటానని,అంతటి ప్రేమ కనబర్చిన మా మహిళా సోదరీమణులకు, మా యువకులకు, మా పంచాయతీకి మంచి చేసి తీరుతానని తెలిపారు. ఈ సమావేశం అనంతరం సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు రాలేనివారి అర్జీలు స్వీకరించారు.తరువాత పెద్ద మురహరిపురం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించి, ప్రతీ మహిళకమలను, అవ్వాతాతలను పలకరించి సంక్షేమ పథకాలు అమలు తోపాటు వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అనంతరం చిన్న మురహరిపురం చేరుకుని పార్టీ జెండా ఆవిష్కరించారు.

మనం అధికారులకి వచ్చి మూడు సంవత్సరాలు అయిందని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందించాలని గొప్ప సంకల్పంతో మంచి ఉద్దేశంతో పనిచేశామని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచింది కనుకా ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? ప్రజలకు ఏమైనా అవసరం ఉన్నాయా? ప్రజలు మన నుంచి ఇంకా ఏమైనా కోరుకుంటున్నారా? అని నేరుగా మనం వాళ్ళతో మాట్లాడాలని ఈరోజు మీ అందరికీ కలుసుకోవాలని, ఈరోజు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇక్కడకు వచ్చానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి తోపాటు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రావు మాస్టారు, ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, వైస్ జడ్పీ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు గుర్రయ్య నాయుడు, ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో,ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ, హెల్త్ ఆఫీసర్, పంచాయతీ రాజ్ జేఈ, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు మరియు పంచాయతీ పెద్దలు విశ్వనాథం, గోపాల్, రామారావు,చలపతి, శ్యామ్,నాయకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.ం



# బీసీల్లో సీఎం జగన్ ఆనందాన్ని నింపారు

## - బీసీ ఉద్యమకారుడు ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు పంపడం పై హర్షం

మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : దాదాపుగా 47 సంవత్సరాలుగా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాల విద్య , ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేసిన బిసి జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్యను రాజ్యసభ కు పంపడంపై రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు పితాని ప్రసాద్ హర్షం వ్యక్తం చేసారు.బుధవారం ఆంధ్ర యూనివర్సిటీ లో జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద సహచర నాయకులతో కలిసి పితాని ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ నుంచి అనూహ్యంగా రాజ్యసభ అభ్యర్థిగా బీసీ జాతీయ నేత ఆర్.కృష్ణయ్యను ఎంపిక చేసి బీసీల్లో జగన్మోహన్ రెడ్డి రెడ్డి ఆనందం నింపారన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షునిగా ఆర్ కృష్ణయ్య. దేశవ్యాప్తంగా బీసీల కోసం చేస్తున్న పోరాటాన్ని గుర్తించి రాజ్యసభకు పంపారని కొనియాడారు.పక్క రాష్ట్రం వాడంటూ కొంతమంది ఆర్ కృష్ణయ్య పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన్నుకేవలం ఒక్క రాష్ట్ర నాయకునిగా పరిగణించడం సరికాదని హితవు పలికారు.రాజ్యసభలో బీసీల గొంతును వినిపించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆర్.కృష్ణయ్య కు అవకాశం కల్పించారని త్వరలో దేశవ్యాప్తంగా జరుగబోయే జనగణన సందర్భంగా బీసీ లో కోసం కృష్ణయ్య గట్టిగా పోరాడగలరన్నారు.

రాజ్యసభలో బీసీ బిల్లు ప్రవేశపెట్టించడమే కాకుండా, చట్టసభలో 50శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని, కేంద్రంలో మంత్రిత్వ శాఖ పెట్టాలని బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని, బీసీలకు అన్నిరంగాల్లో రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని పార్లమెంట్‌లో పోరాడిన ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్నిరంగాలలో 44శాతం వాటా కల్పించి ఈ వర్గాల నాయకత్వంతో పాటు, అధికారంలో వాటా, సాధికారత కల్పించి బీసీ కులాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాటలు వేశారని ప్రసాద్ అన్నారు.దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరేళ్ల పాలనలో బీసీల కోసం ప్రత్యేకంగా ఎలాంటి హామీలు ఇవ్వకుండానే ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ,గృహనిర్మాణం, పావలా వడ్డీ పథకం వంటి అనేక సంక్షేమ పథకాలతో బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు బాటలు పరిచారన్నారు. బీసీ లకు సముచిత స్థానం కల్పిచి గౌరవించిన జగన్మోహన్ రెడ్డికి పితాని ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం వీ.అన్నాజీరావు,డాక్టర్ వెంకట్ నాయుడు,ఎంఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్ టు బ్యాక్ బాలీవుడ్ ఆఫర్స్ ని రిజెక్ట్ చేస్తున్న సమంత



సౌత్ ఇండియా టాప్ యాక్ట్రెస్ లో సమంత రూత్ ప్రభు ఒక్కరు అని చెప్పొచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప: ది రైజ్' సినిమాలో స్పెషల్ సాంగ్ చేసిన తర్వాత ఈ బ్యూటీ క్రేజ్ మరింత పెరిగింది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' లో నటించిన తర్వాత నార్త్ లో కూడా ఈ గ్లామర్ క్వీన్ కి ఫుల్ ఫాలోయింగ్ ఉంది. ఈ గ్లామర్ బ్యూటీ తెలుగులో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ కి సైన్ చేస్తున్న సంగతి అందరికి తెలిసందే. తాజాగా ఇప్పుడు హిందీలో వచ్చిన బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లను సామ్ రిజెక్ట్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ స్టార్ హీరోయిన్ కేవలం పెద్ద పెద్ద కమర్షియల్ సినిమాల్లో కనిపించాలని చూస్తున్నట్లు సమాచారం. ఈ గ్లామర్ బ్యూటీ యశోద మరియు శాకుంతలం సినిమాలో కనిపించనుండగా, ప్రస్తుతం 'ఖుషి' సినిమా షూటింగ్ లో బిజీగా ఉంది.

## ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో కమల్ - తారక్ నటిస్తున్నారా ?!



ఆర్ఆర్ఆర్ మూవీతో ఎన్టీఆర్‌కి, చరణ్‌కి మంచి గుర్తింపు లభించింది. ఈ సినిమా హిట్ తర్వాత ఈ ఇద్దరి స్టార్ హీరోల సినిమాలు మళ్లీ ఎప్పుడు విడుదలవుతాయా అని అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత మెగా పవర్‌స్టార్ చెర్రీ జోష్ తగ్గకుండా ప్రముఖ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నారు. అయితే తారక్ మాత్రం ఇప్పటివరకు ఏ చిత్ర షూటింగ్‌లోనూ పాల్గొనలేదు. దీంతో అభిమానులు కొంత డిసప్పాయింట్‌కు గురవుతున్నారు. వాస్తవానికి ఆర్ఆర్ఆర్ తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కే చిత్రంలో ఎన్టీఆర్ నటించాల్సి ఉంది. అయితే 'ఆచార్య' మూవీ ఆశించినరీతిలో హిట్ కాకపోవడంతో.. కొరటాల శివ ఎన్టీఆర్‌తో తెరక్కెంచే మూవీ స్క్రిప్టుని మరోసారి జాగ్రత్తగా పరిశీలించి సెట్స్‌పై తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నారట. అందుకే ఈ చిత్ర షూటింగ్ మరింత ఆలస్యం కానుందని వార్తలొస్తున్నాయి. ఇక ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ కాంబినేషన్‌లో ఎన్టీఆర్ 31 చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఓ కీలకమైన పాత్ర కోసం డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ విశ్వనటుడు కమల్‌హాసన్‌ను ఎంపిక చేసుకున్నారట. ఇప్పటికే ఈ పాత్ర కోసం ప్రశాంత్‌నీల్ కమల్‌హాసన్‌ను సంప్రదించారని తెలుస్తోంది. అయితే ఈ చిత్రంలో నటించడానికి కమల్ ఒప్పుకున్నాడా లేదా అనేది తెలియాల్సి ఉంది. తారక్- కమల్ తెరపై కనిపిస్తే.. ఆ ఫీల్ మాటల్లో చెప్పడం ఎవరివల్లా కాదు. ఈ వార్తలు నిజమైతే.. తారక్- కమల్ కాంబినేషన్ కన్‌ఫర్మ్ అయితే అంచనాలు తారాస్థాయిలోనే నెలకొంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

## నేటి నుంచి థాయ్ లాండ్ ఓపెన్



బ్యాంకాక్ : నేటి నుంచి మొదలయ్యే థాయ్ లాండ్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభం కానుంది. థామస్ కప్ టైటిల్ భారత్‌కు దక్కడంలో కీలకపాత్ర పోషించిన డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి వైదొలింగింది. చిరాగ్ శెట్టి గాయపడటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో థామస్ కప్ 'హీరో'లు కిడాంబి శ్రీకాంత్, ప్రణరు బరిలో ఉన్నారు. 2019 ప్రపంచ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత సాయిప్రణీత్, సౌరభ్ వర్మ కూడా పోటీపడుతున్నారు. మహిళల సింగిల్స్‌లో భారత స్టార్స్ పీవీ సింధు, సైనా నెహ్వాల్ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు.

## టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోన్న హీరో అర్జున్ కూతురు



తమిళ ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి స్టార్ సీనియర్ హీరోలు కమలహాసన్ .. శరత్ కుమార్ కూతుర్లు హీరోయిన్లుగా ఎంట్రీ ఇచ్చారు. వారు తమిళ్ తె పాటు తెలుగులోను ఫేమస్ అయ్యారు. ఇక మరో కోలీవుడ్ స్టార్ సీనియర్ హీరో యాక్షన్ కింగ్ అర్జున్ కూతురు ఐశ్వర్య కూడా తమిళ్ లో కథానాయికగా పరిచయమైంది. ఇక ఇప్పుడు ఆమె కూడా టాలీవుడ్ పై కన్నేసింది. ఇక్కడ కూడా జెండా పాతటానికి రెడీ అయ్యింది.

ఐశ్వర్య అర్జున్ తమిళ .. కన్నడ భాషల్లో ఒకటి రెండు సినిమాలు చేసింది. లుక్ పరంగా మంచి మార్కులు కొట్టేసింది. దాంతో ఇక వరుస సినిమాలు చేస్తుందని అంతా అనుకున్నారు.కానీ ఆ తరువాత ఆమె తమిళంలోగానీ .. కన్నడలో గాని మళ్లీ తెరపై కనిపించలేదు. కన్నడలో తన సొంత బ్యానర్లో .. సొంత డైరెక్షన్లో ఐశ్వర్యను పరిచయం చేసిన అర్జున్, తెలుగులోను అదే తరహాలో ఆమెను పరిచయం చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడని సమాచారం. ఇక ఐశ్వర్య ఎంట్రీకి సంబంధించి ఆల్రెడీ స్క్రిప్ట్ కూడా రెడీ అయిందని సమాచారం. అర్జున్ కి స్టోరీ సెలక్షన్ స్క్రీప్ ప్లే పై మంచి పట్టు ఉంది. అదే విధంగా డైరెక్టర్ గా.. ప్రొడ్యూసర్ గా కూడా మంచి అనుభవం ఉంది. ఈ ఎక్స్ పీరియన్స్ తోనే పక్కా ప్రణాళికతో ఐశ్వర్య ఎంట్రీ ని ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతే కాదు కథకు తగ్గట్టుగా హీరోను కూడా సెలక్ట్ చేసుకున్నాడట అర్జున్. అర్జున్ తన కథకి తగిన హీరోగా విష్వక్సేన్ ను ఎంచుకున్నాడని టాలీవుడ్ లో టాక్ నడుస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అనౌన్స్ మెంట్ వస్తుందని సమాచారం. రీసెంట్ గా విష్వక్ 'అశోకవనంలో అర్జున కల్యాణం తో సక్సెస్ ను అందు కున్నాడు. మరి ఈ సినిమా కన్ ఫార్మ్ అయినతే.. ఐశ్వర్యకు టాలీవుడ్ లో ఎలాంటి వెల్కం లభి స్తుందో చూడాలి.

## స్టయిలీష్ లుక్‌లో కీర్తిసురేష్



కీర్తిసురేష్ ని మొన్నటి వరకు మహానటిగా పిలుచుకునే వాళ్లు. అభిమానులే కాదు, సాధారణ ఆడియెన్స్ కూడా కీర్తిసురేష్ అంటే మహానటిగానే గుర్తు పడతారు. అంతగా ఆ సినిమాతో ఆడియెన్స్ లో చెరగని ముద్ర వేసుకుంది. కానీ ఇప్పుడు కొత్త పేరు వచ్చి చేరింది. మహేష్ సినిమా కారణంగా మహానటిట్యాగ్‌కి చెక్ పడింది. కళావతి%గా ఇప్పుడు సందడి చేస్తుంది. పేరు మారడమే కాదు, లుక్‌ని కూడా మార్చేసింది కీర్తి. పేరుతోపాటే ట్రెడిషనల్ లుక్ లోనుంచి ట్రెండీ లుక్‌లోకి మారిపోయింది. గ్లామర్ పరంగానూ ట్రెండ్‌ని ఫాలో అవుతుంది. ఇన్నాళ్లు సాంప్రదాయానికి పెద్దపీఠ వేసిన ఈ అమ్మడు ఇప్పుడు గ్లామర్‌కి గేట్లు ఎత్తేసినట్టుంది. సర్కారు వారి పాట చిత్రంలో ఆమె కమర్షియల్ రోల్ చేయడంతో, ఆ సినిమా ప్రమోషన్ నుంచి కీర్తి అత్యంత ట్రెండీగా కనిపిస్తుండటం విశేషం. పొట్టి దుస్తుల్లో క్లీవేజ్ షో చేస్తూ గ్లామర్ డోస్ పెంచుతూ కనిపించింది. వెస్ట్రన్ దుస్తుల్లో ఫ్యాన్స్ ని ఫిదా చేస్తుంది. హెూమ్లీ బ్యూటీ నుంచి కమర్షియల్ హీరోయిన్‌గా టర్న్ గా తీసుకుంది కీర్తిసురేష్. మొన్నటి వరకు తాను పెట్టుకున్న హద్దులు చెరిపేసింది. చిన్నప్పటి నుంచి ఉన్న కట్టుబాట్లకి బ్రేక్ చెప్పేసింది. అందాల ఆరబోతకి సిద్ధమే అనే సిగ్నల్స్ ఇవ్వడమే కాదు, ఏకంగా చేసి చూపిస్తుంది. వరుసగా ఆమె గ్లామర్ ఫోటో షూట్లతో రెచ్చిపోతుంది. ఆయా ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసుకుంటూ ఫ్యాన్స్ ని కనువిందు చేస్తుంది. లేటెస్ట్ గా కీర్తిసురేష్ స్టయిలీష్ లుక్‌లో కనువిందు చేస్తుంది. బ్లాక్ అండ్ ఎల్లో కాంబినేషన్‌లో ట్రెండీ వేర్ ధరించి హెయలు పోయింది. గుర్తుపట్టలేనంత స్టయిలీష్‌గా ముస్తాబై కనువిందు చేస్తుంది. ఫ్యాన్స్ కి పిచ్చెక్కిస్తుంది. తాజాగా ఆమె పంచుకున్న ఫోటోలు సామాజిక మాధ్యమాలను ఉలిక్కిపాటుకి గురి చేస్తున్నాయని చెప్ప డంలో అతిశయోక్తి లేదు.

## శేఖర్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో శివాని భావోద్వేగ స్పీచ్



టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ నటించిన కొత్త చిత్రం శేఖర్. రాజశేఖర్ భార్య, సీనియర్ నటి జీవిత ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేసారు. మలయాళ సూపర్ హిట్ చిత్రం జోసెఫ్ కు తెలుగు రీమేక్ ఇది. ఇందులో రాజశేఖర్ పెద్ద కూతురు శివాని ఒక స్పెషల్ రోల్ లో నటించారు. మంగళవారం సాయంత్రం ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజశేఖర్, జీవిత, శివాని, శివాత్మిక, నిర్మాతలు, తదితర చిత్రబృందం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకను గ్రాండ్ సక్సెస్ చేసారు. స్టేజిపై శివాని మాట్లాడుతూ ఒకింత భావోద్వేగానికి గురయ్యింది. తన వల్ల రాజశేఖర్ కు కోవిడ్ వచ్చిందని, తనకు 3రోజుల్లోనే తగ్గిపోయినా, తన తండ్రికి మాత్రం చాలా సీరియస్ అయిందని శివాని తెలిపింది. ఒక నెలన్నర పాటు హాస్పిటల్ బెడ్ పైనే ఉన్న రాజశేఖర్ ను చూసి జీవితం స్తంభించినట్టు అనిపించిందని చెప్పింది. కోవిడ్ తర్వాత ఈ సినిమాకోసం రాజశేఖర్ చాలా కష్టపడ్డారని, ఒకరకంగా ఈ సినిమా ఆయనకు పునర్జన్మ ఎత్తిన తర్వాత మొదటి సినిమా అని శివాని పేర్కొంది. తన తల్లిపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, వారందరికీ శేఖర్ సినిమా గట్టి జవాబు ఇస్తుందని శివాని తెలిపింది. శేఖర్ సినిమా మే 20న విడుదల కాబోతుంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతమందించారు.

## భారత్‌తోనే సాధ్యం




న్యూఢిల్లీ : విజయం సాధించిన క్రీడాకారుల బృందాన్ని ఆదేశ ప్రధాని అభినందించడం ఎక్కడ చూడలేదని భారత షట్లర్ చిరాగ్ శెట్టీ పేర్కొన్నారు. ఇది కేవలం భారత్‌లోనే సాధ్యమని అన్నారు.

# ఫ్రాన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తళుక్కుమన్న ఇండియన్ సెలబ్రిటీస్..!











ప్రపంచ చలనచిత్ర రంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన 'కేన్స్' చలనచిత్రోత్సవం మంగళవారం ఫ్రాన్స్‌లో వైభవంగా ప్రారంభమయ్యింది. ముఖ్యంగా ఈ వేడుకల్లో భారతీయ నటీనటులు తళుక్కున మెరిశారు. వివిధ అందమైన వస్త్రధారణలతో కనువిందు చేశారు. ఇంకేముంది... ఫొటోగ్రాఫర్లు ఫుల్ బిజీ అయిపోయారు. తారలు తళుక్కుమన్నవేళ.. వారి ఫొటో ఫోజులు ఏమాత్రం మిస్ కాకుండా క్లిక్‌మనిపించారు..!

ఫ్రాన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తళుక్కుమన్న ఇండియన్ సెలబ్రిటీస్..!

భారత్‌కు 'గౌరవ సభ్య దేశం' హెూదా...ఈ వేడుకల ప్రారంభోత్సవానికి భారతీయ నటీనటులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారిలో పూజా హెగ్డే, ఏఆర్ రెహమాన్, తమన్నా, మాధవన్, నవాజుద్దీన్, దీపికా పదుకొణే, ప్రియాంక చోప్రా, ఐశ్వర్య తదితరులు ఉన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ ఉత్సవాల్లో వివిధ దేశాలకు చెందిన తారలు హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో భారత్‌కు 'గౌరవ సభ్య దేశం' హెూదా దక్కడంతో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ నేతఅత్వంలో పలువురు సెలబ్రిటీలు ఈ వేడుకలకు హాజరయ్యారు.

ఆకట్టుకున్న సెలబ్రిటీల ఫొటో ఫోజులు..! మాధవన్, రిక్కీ కేజ్, వాణీ త్రిపాఠి, ప్రసూన్ జోషి, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శేఖర్ కపూర్.. తొలి రోజున ఎర్రతివాచీపై ఫొటోలకు ఫోజులిచ్చారు.

# గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరము ప్రారంభం

## - మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ కొండా రమాదేవి





విశాఖపట్నం (విజయభాను న్యూస్):

విద్యార్థులకు సృజనాత్మకశక్తి, విజ్ఞానవికాసం పెంపొందేలా విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని జీవీఎంసీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ కొండా రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరానికి మేయర్,ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, మత్స్యకార ఫైనాన్స్ కార్పరేషన్ చైర్మన్ కోలా గురువులు ముఖ్యఅతిదులుగాహాజరై సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరం ద్వారా విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయవచ్చని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ విద్యార్థి వయస్సులో ఆటపాటలతో పాటు చదువు అవసరమని, ప్రతి విద్యార్థికి పుస్తకపఠనం మంచి లక్షణమని వేసవి సెలవుల్లో సబ్జెక్ట్ తో పాటు వివిధ రకాల పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ కొండా రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు జూన్ 30వ తేదీ వరకు నిర్వహిస్తామని, కథలు వినడం, చెప్పడం,పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రతి రోజూ ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకూ నిర్వహిస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిబిరానికి హాజరై సృజనాత్మకతను పెంచుకొనేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో మత్స్యకార ఫైనాన్స్ కార్పరేషన్ చైర్మన్ కోలా గురువులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ జీవీఎంసీ 29 వ వార్డు కార్పొరేటర్ ఉరుకుటి నారాయణరావు, మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బోధలపాటి ఉమామహేశ్వరరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎఫ్ .ఏ.సి ఎన్ లలితా, వాసర్ల సబ్రమన్యం, బాదంపుడి వాసు, రెడ్నం మహేష్, కొలిమల్ల నరసింగ్, అధికసంఖ్యలో విద్యార్థుల తల్లి తండ్రులు,విద్యార్థినీ విద్యార్థులు, గ్రంధాలాయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## జివిఎంసి కమిషనర్ ను కలసిన జనగణన కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర జనగణన కమిషనర్ బాల కృష్ణారావు, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో వారిరువురూ సమావేశమై నగరంలోని జనగణనపై చర్చించారు. జరగబోయే జనగణన కార్యక్రమంలో జివిఎంసి తరుపున సహాయ సహకారాలు అందించాలని, ముందుగానే ప్రణాళికలను రూపొందించుకోవలసినదని కమిషనర్ ను కోరారు. జివిఎంసి కమిషనర్ స్పందిస్తూ నగరంలో జరగబోయే జనగణనకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి రెండవసారి రాజ్యసభ సభ్యునిగా నియమితులైన శుభ సందర్భంగా తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్.

# రాజ్యసభలో బీసీలకు ప్రాధాన్యత

## - మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ హర్షం



శ్రీకాకుళం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభ సభ్యుల ఎంపికలో బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించడం ఎంతో హర్షణీయమని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా వైఎస్ఆరిస్పీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటనని విడుదల చేశారు. తమ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రాజ్యసభ విషయంలో బీసీలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. బీసీలపై సీఎం జగన్ చూపిస్తున్న ప్రేమ, ఆదరణ మరే ముఖ్యమంత్రి చూపలేదన్నారు. బీసీలకు సీఎం జగన్ ఇస్తున్న ప్రాధాన్యతను చూసి దేశంలో అందరూ ప్రశంసిస్తున్నారని చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి మొదట్నుంచీ బీసీలంటే బ్యాక్ బోన్ అంటూనే ఉన్నారని గుర్తు చేశారు. చెప్పిన విధంగానే బీసీలకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. బీసీ ఉద్యమాలతో దేశం మొత్తం సుపరిచితుడైన అర్. కృష్ణయ్య ఎంపికతోనే జగన్ తన ఉద్దేశ్యాన్ని స్పష్టంగా చెప్పారని కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండలం ఈదులవలస లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం, శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్..

## దిశా ఎస్.ఒ.ఎస్ యాప్ పై అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న చొక్కాకుల

సిరిపురం (విజయభాను న్యూస్) : మహిళలు పై జరగుతున్న నేరాలను అరికట్టుటకు ఆంద్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన దిశా యాప్ పై బుధవారం స్థానిక సిరిపురం వుడా బాలల మందిరం లో విశాఖపట్నం పోలీస్ కమీషనర్ శ్రీ కాంత్ అధ్వర్యంలో దిశా ఎస్ ఒ ఎస్ యాప్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో కలెక్టర్ మల్లికార్జునరావు , నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి మరియు ఇతర ప్రజాప్రతినిదులు, అధికారులతో కలిసి వీకే పీసీపీఐఆర్ యు డి ఏ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు పాల్గొన్నరు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్డునులు మరియు మహిళలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయం

## - 14 వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేకే రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం 14వ వార్డు గ్రీన్ పార్క్ కాలనీ, బాలయ్య శాస్త్రి లేఔట్, ప్రాంతంలో 14 వ వార్డు కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు తో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు గడప గడపకు పర్యటించారు. ఈ సంద్భంగా గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు ఇప్పటివరకు ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు .

అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇచ్చిన హామీలను 95శాతం నెరవేర్చటమే కాకుండా హామీ ఇవ్వలేని సరికొత్త పథకాలను ప్రజలకు అనుగుణంగా రూపుదిద్ది వారికి అందించి ప్రజా అభిమానంతో చురాగొంటున్నారని ఆయన అన్నారు. మేము ప్రతి గడపగడపకు వెళు తున్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జీవీఎంసీ మేయర్ గొలగానీ హరి వెంకట కుమారి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు కార్పొరేషన్ డైరెక్టర్లు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష రాస్తూ విద్యార్థి మృతి

పాతపట్నం: శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో విషాదం నెలకొంది. ఇంటర్ పరీక్ష రాస్తూ ఫస్టియర్ విద్యార్థి బూరాడ కార్తీక్ సృహ కోల్పోయి మృతిచెందాడు. ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఫస్టియర్ పరీక్ష రాస్తున్న కార్తీక్ సృహ కోల్పోవడంతో పాతపట్నం సామాజిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స నిర్వహిస్తుండగా విద్యార్థి మృతిచెందాడు. మెదడు సంబంధిత సమస్యతోనే మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. విద్యార్థి స్వగ్రామం సారవకోట మండలం దాసుపురం. కార్తీక్ మృతితో అతడి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com